
శిరంశెట్టి కాంతారావు

# నీటి మంటలు



ఉత్తరం వైపున మబ్బు కొండలు, కొండలుగా పెరుక్కొస్తుంది. పురిటి నొప్పులతో ఏ క్షణంలోనైనా ప్రసవించటానికి సిద్ధంగా ఉన్న నిండు చూలాలిలా మేఘాలు ఇప్పుడో, ఇంకో క్షణానికో వర్షించే వాటిలా చల్లగా అటూ ఇటూ కదులుతున్నాయి.

మిట్టమధ్యాహ్నమే చిమ్మ చీకట్లు కమ్ముకొచ్చి, ఎందుకో గాని తీతువు పిట్టలు అరవ సాగాయి.

ఆకాశం వాకిట్లో మెరుపు పాములు కళ్ళు మూతలు పడేంత వేగంగా వచ్చిపోతున్నాయి.

ఫెళ ఫెళా మంటు మర్రి చెట్టును కూల్చేసిన పిడుగు భూమి గుండెకు రంధ్రంచేస్తూ పాతాళానికి జారిపోయింది.

అటువంటి వాతావరణాన్ని అందరూ రెండు చేతులతో ఆహ్వానిస్తున్నట్టు ఎవ్వరు కూడా ''అర్జునా! అర్జునా!'' అనడం లేదు.

ఒలకబోసుకోవడానికి ఎక్కడి ముంతల్లోనూ మూడేళ్ళుగా నీళ్ళు లేవు.

''మూడేండ్లనుంచి ఇదే వరస. చినుకు పడ్డ పాపాన పోలేదు. చుక్క చినుకు లేక రేగళ్ళన్ని మడాలు ఇరక్కపోయ్యేంత నెర్రెలు గొట్టినై. దుబ్బ చేలల్లో ఎర్రమట్టి గాలికి సుడులు తిరుగుతా మబ్బులు తాకుతుంది, మరి ఇయ్యాల్నన్న వాన వొంగుద్దో!?'' అనుకుంటు మోర పైకెత్తి తల్లి పొదుక్కేసి చూస్తున్న తరిపి దూడలా మబ్బులకేసి చూడ సాగాడు బసవయ్య.

బసవయ్యది రామాపురం. సన్నకారు రైతు. వానల్లేక, పంటల్లేక, అప్పులు పుట్టక ఎండు చేపలా ఉన్నాడు. ఇద్దరు కొడుకులు. పెద్దకొడుకు పెళ్లై ్ళంది. చిన్నకొడుకు ఊళ్ళోనే పనీపాటులేకుండా తిరుగుతుంటాడు. ఈమధ్యనే పెద్దకొడుకు, కోడలు జరుగుబాటులేక చినుకు పడ్డదాక బతికొస్తామని పట్నానికి వలస పొయ్యారు.

బసవయ్య భార్య ఆదెమ్మ ''మెడలే నొచ్చేట్టు ఏంజూస్తున్నీవ్? వానేమోగాని నెత్తిన పిడుగులు పడతై ఇంట్లకు రారాదు''అంటు పెనిమిటిని లోపలకి రమ్మంటు పిలిచింది.

''లేదు, లేదు ఇయ్యాల వాన పడుద్ది సూడు. అంగో, దూరంగ ఎక్కడ్నో పడ్తనే ఉంది. మట్టి వాసన సూడు పాశంలెక్క కమ్మగ ఎట్లగొడ్తుందో'' అంటు ముక్కులు చిట్లిస్తూ మకరందం వాసన చూసిన తుమ్మెదలా ఆ మట్టి వాసన పీలుస్తూ ఆనందపడ సాగాడు బసవయ్య.

కరగబోసిన వెండి జల్లెడలోనుండి జారిపోతున్నట్టు సన్న, సన్న చినుకులు 'సటక్ సటక్'మంటు నేల రాలుతుంటే మోడువారిన బతుకు చెట్టు చిగురిస్తుందన్న ఆనందంతో బసవయ్య మనస్సు మారాకులు తొడిగి తూగాడసాగింది.

చూస్తుండగానే చినుకులు చిరుజల్లుగామారి వర్షం విరబూసింది.

చంటిపిల్లాడిలా ఇంట్లోకి గెంతిన బసవయ్య పట్టరాని ఆనందంతో ''సూసినవా! ఇయ్యాల వాన పడుద్దన్న, పడ్తనే ఉంది మరి'' అంటు భార్యను పట్టుకొని ఊపెయ్య సాగాడు.

''సరె, సరె! నువ్ పంచాంగం చెప్పే పంతులువే గాని, ఆ తాంబాళం దెచ్చి ఈ ఎన్ను గర్రికింద పెట్టు. నేనీ డబరాగిన్నెలో నీల్లు పారబోస్తగాని'' అంటు భర్తకు పని పురమాయించింది ఆదెమ్మ.

వాళ్ళ పూరింటి మీది పైకప్పంతా కోళ్ళు చెలగడంతో వర్షానికి ఇల్లంతా కరుస్తుంటే గిన్నెలు, చెంబులు, తాంబాళాలు పెడుతూ వర్షావధానమే చెయ్యసాగింది ఆదెమ్మ.

చుక్కెమ్మటి చుక్క జిల్లేడు మొగ్గలు రాలినట్టు వచ్చి తాంబాళంలో కురుస్తున్న నీళ్ళను చూస్తూ ''ఈ నీల్లు లేకనే గద కొడుకు, కోడలు బతక బొయ్యింద్రు, ఆ ఊరుగాని ఊళ్లో ఏం తింటుంద్రో, ఏం పంటుంద్రో! ఈ వానకు చెర్వు నిండితే ఇంటికి రమ్మని కబురుపంపాల'' అనుకున్న బసవయ్య. నీళ్ళతో నిండిపోయిన తాంబాళం తీసి, దాని స్థానంలో ఓ చెంబు పెట్టాడు.

అప్పుడు మొదలైన వాన ఆ రాత్రంతా తెరలు, తెరలుగా కురుస్తునే ఉంది.

కప్పర, కప్పర చీకటితోనే లేచి ఆదర, బాదరగా చెరువు దగ్గరకువెళ్ళి వచ్చిన బసవయ్య ''పెద్దచెర్వు మూడొంతులు నిండింది. ఇంగ నాట్లేసుకోవచ్చునేమో. ఉన్న చెర్వునీల్లు మన ఒక్క ఊరికైతే ఈ వానకాలం పంటకు ఢోకాలేదు. సావంత ఆ సీతంపేట వాల్లతోనే వచ్చింది. ఆల్లకూ ఈ నీల్లే పావ్వాలంటే కస్టం''అంటు బసవయ్య తన మనసులో ఉన్నదంతా భార్యతో చెప్పుకొచ్చాడు.

''మూడేండ్లాయె వాన చిన్కులేక, మనలెక్క ఆల్లు మాత్రం .బత్కొద్దు! పెద్ద చెర్లో మనూరోల్లకెంత అక్కుందో, ఆల్లకూ అంతే అక్కుంది గాదు!?'' అంటు ఆదెమ్మ భర్త ఆలోచనలను నిష్కర్షగా ఖండించింది.

దాంతో వెనకా, ముందూ ఆలోచిస్తు ''నువ్ సెప్పేది గూడ నిజమే అనుకో, కాని ఉన్న నీల్లు రెండూల్లకు పారాలంటే మాత్రం అందరం చెడ్తం. ఏమైన మనూర్లో చెర్వు కదా మనం వాడుకున్నంకనే ఆల్లకు. 'తను బుక్క తౌడు లేదు గాని లంజకు పంచదార' అన్నట్టు మనకే అస్తు, బిస్తు నీల్లైతే ఆల్లకే మిస్తం''అన్నాడు బసవయ్య భార్యతో.

''ఏందో! నువ్వు మాట్లాడేది సాలుగ లేదు. ఐనా ఇప్పుడయ్యిన్ని మనకెందుగ్గాని ఆ ఇంటెనక కంచెకు ఏమన్న కాకెరకాయలు ఎల్లు తయేమో సూడు, ఈ పూటకు కంచంలోకి ఏం కూరలేదు''

''ఛీ నీయమ్మ! నీ కండ్లముందు వొట్టిగ కనబడ్తేసాలు పందిరి గుంజగ్గూడ పనిజెప్తవే''అనుకుంటు బసవయ్య ఇంటివెనక కంచిమీది కాకర తీగలు పైకెత్తి పారిజూస్తు దొరికిన కాయలు దొరికినట్టు పంచె చెంగులో వేసుకోసాగాడు.

* * *

రామాపురానికి, దానికి దిగువన ఉన్న సీతంపేటకు కల్పి ఒకే పెద్ద చెరువు. ఆ పెద్దచెరువు అలుగుపడితే ఆ నీళ్ళూ, పొలాలమీది మురుగునీరూ కలిసి సీతంపేటలో ఉన్న చిన్న చెరువులోకి చేరుతాయి. ఆ నీళ్ళతో సీతంపేట పొలాలు కూడా సాగుబడి అవుతాయి. ఐతే గత మూడేళ్ళనుండి వానల్లేక, పంటల్లేక రెండూళ్ళ రైతులంతా నానా ఇబ్బందులు పడుతున్నారు.

''ఇన్నాల్లనుంచి వానకోసం ఎదురుచూసి, ఎదురుచూసి కల్లు లొట్టలు పాయె. ఇప్పుడేమొ కుర్సినట్టే కుర్సి గాని, చెర్వులు సగం సగమే నిండె. ఆట్ని నమ్ముకొని అప్పో, సొప్పో జేసి పొలాలు నాట్లు పెడితే నిల్లు సాలక ఎండిపోయినయనుకో, మూలిగే నక్కమీద తాటిపండు పడ్డట్టైతది'' అన్నాడు వీరాస్వామి పాలికట్టతో గొడ్లకొట్టం ఊడ్చుకుంటు భార్య బతకమ్మతో.

వీరాస్వామిది సీతంపేట. రామాపురం బసవయ్యకు దగ్గర బంధువు. బసవయ్య లాగే నడికారు వయస్సు. నలుగురు పిల్లలు. అంతా తినేవాళ్ళే గాని చేసే వాళ్ళు లేరు. ఉంది రెండెకరాల పొలం. కరువుతో పాటు ఖర్చూ పెరిగిపోయి మనిషి పాడుబడ్డ ఇంటి గోడలా ఉంటాడు.

''నా పెండ్లయిన పాతికేండ్లకెల్లి మనూర్లో ఇంత నీటి

కటకట ఎన్నడు సూడలే. ఈ ఏడుగూడ నాటు మొక్కలు పడకుంటే, మనంగూడ ఇల్లు వాకిలిడిచిపెట్టి దేశాలు పట్టక పోవాల్సిందే'' అంటు అలుకు పిడచతో ఇంటిముందు వారలు అలకసాగింది బతకమ్మ.

'సూడబోతే అట్లనే ఉంది. మన చిన చెర్లకొచ్చిన నీల్లకు నాట్లయితే పడ్తయిగాని, ఆరాంపురం పెదచెర్వుకెల్లివచ్చే నీల్లమీదనే మనూరి పొలాలు పండటమైనా, ఎండటమైనా'' అంటు వీరాస్వామి ఊడ్చిన కసువంతా పేడ తట్టలోకి ఎత్తిపోసాడు.

''నాట్లో, పాడోని ముందు గొడ్ల, మనుసులకు తాగడానికి నీల్లోస్తైనై. లేకపోతే ఆ వంజరోల్ల బోరుకాన్నుంచి నీల్లు మొయ్యలేక సస్తుంటిమి'' అంటు బతకమ్మ అలుకుపిడిచే తీసుకెళ్ళి కోళ్ళగూటి మూలకు పెట్టింది.

''ఎట్లయిన గానియ్యి, ముందర నార్లయితే పోద్దాం''అంటు చేతులకంటిన పేడ ఎండుగడ్డితో తూడ్చుకుంటు ''ఇట్లా! పెండ తట్టలేపుదువు గాని'' అంటు తిల గుడ్డ సర్దుకోసాగాడు వీరాస్వామి.

''నల్లురితో నారాయణ, కులంతో గోయింద,'' ఊర్ల అందరెట్లయితే మనం అట్లనే'' అంటు అలుకుమీద ముగ్గుతో ముటికిళ్ళు కొట్టేది ఆపి, వచ్చి భర్త నెత్తికి పేడ తట్ట ఎత్తింది. రైతుల కళ్ళల్లో ఏమాత్రం సంతోషం లేకుండానే తొలకరి మొదలైంది...

పసుపుగడ్డి దొరకని ఎద్దులు రంకెలెయ్యటం ఎప్పుడో మర్చిపొయ్యి, ఉస్సూరుమంటు సాలు, విరసాల్లు దున్నుతున్నాయి. అంతా ఏదో కనబడని దిగులు గూడుకట్టుకొని ఎక్కడా నవజీవనం తొణికిసలాడడం లేదు. అందరిలోనూ ఏదో వెలితి కొట్టొచ్చినట్టు కన్పిస్తుంది.

అటువంటి ఒకరోజు...

రామాపురం రైతులంతా పంచాయితీ ఆఫీస్‌ముందు సమావేశమై పెద్దచెర్ల నీల్లు కావాలని సీతంపేట వాల్లుగూడ పొత్తుకొస్తె మనగతేంది?! ఉన్న నీల్లు మనూరి ఆనకట్టుకే సాల్తయో లేదో! ఏదన్నగాని ఈ ఏడు, కిందికి నీల్లిచ్చేది లేదు. అంతకు ఆ సీతంపేటోల్లు ఏంజేస్తరో సెయ్యనియ్యి సూద్దాం'' అంటు ఓ నిర్ణయం తీసుకొన్నారు.

రామాపురంలో రైతులంతా కిందికి నీళ్ళియ్యకూడదని తీసికొన్న నిర్ణయం ఆనోట, ఈనోటా పడి చివరికి చేరాల్సిన చోటైన సీతంపేట రైతులకు చేరింది. విషయం తెలిసిన సీతంపేట రైతులంతా ఎవరికివాళ్ళే వచ్చి బొడ్రాయి వేపచెట్టు దగ్గర గుమికూడారు.

''అట్లెట్లు! పండితే అందరియి పండుతై, ఎండితే అందరియి ఎండుతై. ఆ రాంపురం పెద్దచెర్వు-ఆల్లి సొంతమా? ఎనకటి ఎవడు పోయించిండో!? ఎప్పుడో ఓసారి ఆ ఊరంత తగలబడిపోతే అన్నుంచి కొంతమంది పొలాలకు దగ్గరుంటదని, ఈడికొచ్చి ఇండ్లేసుకున్నరంట. అట్లనే ఇదో ఊరైంది. అందుకే ఆ పెద్దచెర్వు మీద ఆల్లకెంత అక్కుందో, మనకంతే అక్కుంది. ఆల్లు నీల్లియ్యనంటే మనం గాజులుతొడుక్కొని కూసుంటమా !? అవసరమైతే ఆల్లోమనమో తేల్చుకుంటంగాని'' అంటు సీతంపేట వాళ్ళా ఓ నిర్ణయం తీసికొన్నారు.

ఓ నిర్ణయం, మరో నిర్ణయానికి కారణై ఏ విపరీత పరిణామాలకు దారితీస్తుందో కాలమే, ఎప్పటికైనా నిర్ణయించాల్సింది.

బొండ్రాయి చెట్టుకింద చేరిన వాళ్ళల్లో అందరికంటే పెద్దవాడైన కిష్టయ్య ''ఓరి దేవుడా! భూమికోసం కొట్లాటలు జరిగినై. ఆడదానికోసం కొట్లాటలు జరిగినైగాని ఇప్పుడు చారెడు నీళ్ళకోసం కొట్లాటలకు సిద్ధమైతుండ్రు. ఇది ఎటు పొయ్యి, ఎటు వస్తుందో గదా!'' అనుకుంటు పైకి మాత్రం ''అరే ఆగండ్రా! ఆల్లూ, మనం ముందు కూసోని మాట్లాడుకోవాలగాని ఇట్ల గొడవలకు తయారైతే పన్లుకావు. నామాటినండి చెర్వుకాడికి ఆల్లను కూడా పిలిపిద్దాం'' అన్నాడు అక్కడున్న అందర్నీ ఉద్దేశించి.

''నువ్వుండవే పెద్దాయనా! ఆల్లంత తేలిగ్గా ఇంటరనుకుంటున్నవా?'' అంటు కిష్టయ్యను పక్కనపెట్టారు ఆ ఊరి యువకులంతా. ఆ గ్రామానికి భీష్ముడి లాంటి కిష్టయ్య తను చెప్పాల్సింది చెప్పి ఎవరూ విన్పించుకోకపోవడంతో లేచి మెల్లగా ఇంటిదారి పట్టాడు.

* * *

రామాపురం పెద్దచెరువు కింద, సీతంపేట చిన్నచెరువు కింద కరిగట్టుసాగి నాట్లు పడ్డాయి. పులకలు పారి, ఏనుకున్న పొలాలన్నీ 'నీళ్ళో, నీళ్ళో' అని మొత్తుకుంటూ చెరువుల తూముల గుండెల నుండి కాలువల నరాల ద్వారా పారుతున్న ఎన్ని నీళ్లైనా తాగేస్తున్నాయి.

రైతులంతా అంగుళం, అంగుళం దుగాలు పరిశీలిస్తూ



''అట్లెట్లు! పండితే అందరియి పండుతై, ఎండితే అందరియి ఎండుతై. ఆ రాంపురం పెద్దచెర్వు ఆల్లి సొంతమా? ఎనకటి ఎవడు పోయించిండో!? ఎప్పుడో ఓసారి ఆ ఊరంత తగలబడిపోతే అన్నుంచి కొంత మంది పొలాలకు దగ్గరుంటదని, ఈడికొచ్చి ఇండ్లేసుకున్నరంట. అట్లనే ఇదో ఊరైంది. అందుకే ఆ పెద్దచెర్వు మీద ఆల్లకెంత అక్కుందో, మనకంతే అక్కుంది.

చుక్క నీరు వృధాకాకుండా ఎక్కడికక్కడ పడ్డ బుంగలు పడ్తట్టే తొక్కి జాగ్రత్తగా నీళ్ళు పారిస్తున్నారు. ఐనా, కిరోసిన్ లేని దీపంలో వత్తి ఎంత తగ్గించినా వెలగనట్టు, అసలు నీళ్ళే తక్కువగా ఉన్న చెరువుల కింద ఎంత జాగ్రత్తగా వాడినా పొలాలకు నీరు చాలక మాడుముఖాలెయ్యసాగాయి.

సీతంపేట చిన్నచెరువులో నీళ్ళు పూర్తిగా ఐపొయ్యాయి. రామాపురం పెద్దచెరువు అలుగుపార్తితే నీళ్ళొచ్చేవి. అసలు ఆ చెరువే సగం, సగం నిండినప్పుడు ఇంకెక్కడి అలుగులు!?

రామాపురం రైతులు దిగువకు చుక్క నీరు జారకుండ జాగ్రత్త పడుతున్నారు.

ఎండిపోతున్న పొలాలు చూసుకొని గుండెలు కెర్లుతుంటే సీతంపేట రైతులంతాచేరి ''మరిప్పుడేం దారి? రాంపురం వాల్లను అడుగుదాం పాండి ఏమంటరో సూద్దాం. మన పొలాలు ఎండబెట్టి ఆల్లపొలాలు పండిచ్చుకుంట మంటరా?! అదీ సూద్దాం'' అనుకొని రామాపురం పెద్దచెరువు అలుగులనుండి వచ్చే కాలువ బాగుచేసుకుంటా చెరువు దాకా చేరుకున్నారు.

సీతంపేట వాళ్ళంతా కాలువ చెక్కుకుంటూ చెరువు దగ్గరకొస్తున్నారన్న సంగతి నిన్న రామాపురం రైతులంతా కట్టమీదకొచ్చి తూముదగ్గర వాళ్ళకోసమే అన్నిట్టు ఎదురు చూస్తున్నారు.

''ఏంది? ఈరసామన్నా! ఊరంత కట్టగట్టుకొచ్చిండ్రు. నీల్లకోసమేనా? ఏం నీల్లో? ఎంకతో? మూడేండ్లనుంచి పొలాలన్నీ బీళ్ళేనాయె. ఇప్పుడేదో సావలేక, బతకలేక అన్నట్టు సొరెడు నీల్లు సెర్లకొస్తె, వాట్ని జూసుకొని నాట్లేస్తిం. అండ్ల మీరు పొత్తుగలిస్తె అందరియి ఎండుతై. ఐనా చెర్వు అలుగే పడకపాయె, అలుగు పడకుంటే మీకు నీల్లెట్లొస్తయనికుంటుండ్రు. ఇదంత ఎందుగ్గాని మీదారి మీరు సూసుకుంటే మంచిది'' అంటు రామాపురం బసవయ్య, సీతంపేట వీరాస్వామితో అందరూ వినేలా అన్నాడు.

'అదెట్లా! ఈ పెద్దచెర్వు మీ సొంతమా? ఇండ్ల మాకూ అక్కుంది. మొదేండ్లనుంచి మియ్యేకాదు, మాయాబీళ్లే! అలుగులు పోస్తేనే నీల్లంటే ఏంది లెక్క?! ఇన్నాల్లనుంచి అలుగు నీల్లే సరిపోయినైగాబట్టి చెర్లనీల్లు మేం అడగలే. ఇప్పుడు అవుసరం అయినైగాబట్టి మేంగూడ వచ్చినం. మా నీల్లు మాకియ్యండి. పండితే అందరం తింటం. ఎండితే అందరం ఎండుతం'' తెగేసినట్టు చెప్పాడు వీరాస్వామి బసవయ్యలాగే అందరికీ విన్పించేలా.

దాంతో రెండూళ్ళవాళ్ళు తూముకు చెరోపక్క విడిపోయి వాళ్ళల్లో వాళ్ళు గుసగుసలుగా మంతనాలు జరుపుకుంటున్నారు.

అందరికంటే వెనుక చిన్నగా చెరువుకట్టమీదికొచ్చిన కిష్టయ్య తూము తంతెమీద నిలబడి ''భారతంలో కౌరవ, పాండవులు కొట్టుకున్నట్టు ఈ నీల్లకోసం రొండూర్ల మధ్య, సుట్టబందువుల మధ్య సిచ్చురేగదు గదా!? పాడువాన అసలు పడకపోయినా బాగుండేది. ఇప్పుడు సూడు, సాలీ సాలని నీల్లకోసం ఒకల్లనొకల్లు ఏంజేసుకుంటరో తెల్వట్లేదు'' అనుకుంటు తిరిగి కట్టెక్కాడు.

మంతనాలు అంతమై పంతాలు ముందుకొచ్చాయి. మట్టి మీద, పంట మీద అనాదిగా పట్టుకోసం మనుషులు సాగిస్తున్న వారసత్వ పోరు ఆ రెండుళ్ళ రైతుల మధ్య మళ్ళీ ఓసారి కసిగా బుసలు కొట్టింది.

''ఏది ఏమైనా ఈసాలు కిందికి నీల్లియ్యం. మా పొలాలు ఎండబెట్టుకొని కిందోల్లకు నీల్లిస్తే, మా గడ్డిమేం తిని, ఎదుటోల్ల గడ్డికొక్కాడ ఎదురుసూడాల''అన్నారు రామాపురం, రైతులు ఓ నిర్ణయానికొచ్చి.

''ఎట్లియ్యరో మేంగూడ జూస్తం. పై ఎత్తునున్నంత మాత్రాన మీ ఇష్టమొచ్చినట్టు చేస్తమింటే మేమేం సేతగాని దద్దమ్మలమా'' మాటకు మాట, ఘాటుగానే స్పందించారు సీతంపేట రైతులు కూడా.

''సరే! సూసుకుందాం కానియ్యండి. ముందు దమ్ములుంటే నీల్లు తీసుకుపొండ్రి'' అన్నాడు రామాపురం రైతుల్లో ఓ ఉడుకు రక్తం యువ కర్షకుడు.

''ఏందిరా! మీరు సూసేది 'మామిడిటెంకె మీది పీసు'' అంటూనే సీతంపేట రైతుల్లో ఇద్దరు గబగబా తూముకున్న రాళ్ళను తొలగించడానికి నీళ్ళల్లో దూకారు.

''అరె! సూస్తరేందిరా?'' అన్నారెవరో రామాపురం గుంపులోనుండి.

అంతే ఆవేశం బద్దలైంది...

బంధుత్వాలు, స్నేహాలు, పరిచయాలు అన్నీ ఉద్రేకం ఉధృతికి కొట్టుకుపోయి ఉన్మాదుల్లా నీళ్ళల్లోకి దూకుతూ ఏది దొరికితే దాంతో, ఎవర్ని దొరికితే వార్ని కొట్టసాగారు.

ఒక్కసారిగా చెరువంతా అరుపులతో, కేకలతో, ఏడుపులు, పెడబొబ్బలతో దద్దరిల్లిపోసాగింది. ఎవరి తల పగలుతుందో తెలియదు. ఎవరి కాలు, చెయ్యి విరుగుతుందో అర్థంకాదు. అందరిలోనూ ఉన్మాదమే. అది నీటికోసం, బతకడంకోసం పుట్టిన జీవన్మరణ పోరాటం.

(మిగతా 11వ పేజీలో)

సోనియా గాంధీ రాజకీయ భవిష్యత్తు అంతగా బాగా లేదు.

ప్రియాంకగాంధీ జాతక చక్రం అద్భుతంగా ఉంది. ఆమె ఒక వెలిగే తార అని ఆమె గ్రహాలు చెప్తున్నాయి. రాజకీయాల్లో ఆమె భవిష్యత్తు చాలా బాగుంది. నరేంద్రమోడీ బయటకువెళ్లే అవకాశం లేదు. కానీ ఆయన పరిస్థితి అయిపోయింది. ఆయన అద్వానీతో చేతులు కలిపినట్లయితే బిజెపికి కొంత మేలు జరుగవచ్చు. కాంగ్రెస్ పార్టీకి సెప్టెంబర్ మొదటి వారానికి ముందు నుంచి కఠిన మైన పరిస్థితి ప్రారంభం కానుంది. రానున్న రెండు మాసాల్లో అయోధ్యలో తన ఆలయ నిర్మాణ ప్రారంభాన్ని శ్రీరామచంద్రుడు మరోసారి చూడవచ్చు.

**బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తుందా?**

ఆగస్టు, సెప్టెంబర్ మధ్య కాలంలో బిజెపికి కాస్త మెరుగైన పరిస్థితి. అద్వానీ ఒక సంచలనం సృష్టించవచ్చు. ఆయన తానుగా ఆలోచించినట్లయితే అయోధ్య సమస్యను పరిష్కరించగలరు. తాను తలచుకుంటే మందిర నిర్మాణాన్ని ఆయన ప్రారంభించగలరు. జూలై ఆగస్టు మధ్య కాలంలో ప్రభుత్వంలో కొన్ని సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అటల్ బిహారీ వాజపేయి అదృష్ట చక్రం మరోసారి కలిసి వచ్చే అవకాశం కనిపిస్తున్నది. ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ఎక్కువకాలం ఆ పదవిలో కొనసాగే అవకాశం లేదు.

**....సోనియాగాంధీ**

ఏప్రిల్ 13 నుంచి మే 13 వరకు సోనియా గాంధీ గ్రహాలు సహకరిస్తున్నాయి. అటల్ బిహారీ వాజపేయి, బిజెపి గ్రహాలను గురువు పూర్తిగా కమ్మేశాడు. పార్లమెంటు రద్దయిన వెంటనే ఎన్నికలు జరిగి ఉంటే బిజెపి లాభపడేది. కానీ ఎన్నికల కమిషన్ ఏప్రిల్ 13 నుంచి, మే పదమూడు మధ్యలో ఎన్నికలు నిర్వహించింది. ఈ కాలం సోనియాకు కలిసివచ్చే కాలం, ఎన్‌డిఏకు దురదృష్ట కాలంగా మారింది. ఏప్రిల్ 13, మే 13 మధ్య కాలంలో ఏర్పడిన ప్రభుత్వం సజావుగా సాగదని నా భావన. సోనియా జాతక చక్రం

> **ప్రియాంకగాంధీ జాతక చక్రం అద్భుతంగా ఉంది. ఆమె ఒక వెలిగే తార అని ఆమె గ్రహాలు చెప్తున్నాయి. రాజకీయాల్లో ఆమె భవిష్యత్తు చాలా బాగుంది. నరేంద్రమోడీ పరిస్థితి అయిపోయింది. ఆయన అద్వానీతో చేతులు కలిపినట్లయితే బిజెపికి కొంత మేలు జరుగవచ్చు.**

చాలా శక్తిమంతమైంది. ఆమె మరింత శక్తిమంతమైన నాయకురాలుగా ఎదుగుతారు. అయితే జూన్ 14 నుంచి జూలై 31 మధ్య కాలంలో సోనియా పెద్దగా సంతోషంగా కనిపించరు. ఈ సమయంలో ఆమె జీవితాన్ని అంగారకుడు శాసిస్తున్నాడు. ఈ పరిస్థితి ఆమె అదృష్టాన్ని తిరగరాయవచ్చు. సెప్టెంబర్ ఆరు నుంచి శని కర్కాటక రాశిలో ప్రవేశిస్తున్నాడు. అది కాంగ్రెస్ జాతక చక్రంలో అంగారకుడికి ఏడో గదిలో ఉంది. ఇది కూడా కాంగ్రెస్‌కు ప్రతికూలమే. గణాంకాలు వాస్తవమైతే కాంగ్రెస్ చాలా ప్రమాదంలో పడుతుంది. మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ ఇబ్బంది పడవచ్చు. పార్టీతో, నాయకులతో సోనియా సంబంధాలు దెబ్బతినవచ్చు. ములాయంసింగ్‌ను దెబ్బ తీయడానికి ఆమె ప్రయత్నించడం ఆమెకే చేటు తెస్తుంది. వినాశకాలే విపరీత బుద్ధి.

సోనియా విదేశీయురాలు కాబట్టి ఆమెను నేను వ్యతిరేకిస్తున్నానుకుంటే అది పొరపాటు. ఆమెను నేను ద్వేషించడం లేదు. నిజానికి నా ఇద్దరు కూతురు దాదాపు సోనియా జన్మించిన సమయంలోనే ఇంచుమించుగా జన్మించింది. దేశానికి సోనియా విలువైన బహుమతి అనడంలో సందేహం లేదు. ఆమెను భారత దేశానికి తీసుకువచ్చినందుకు రాజీవ్ గాంధీకి అంతా కృతజ్ఞతలు చెప్పాలి. నిత్యం నా కూతురిలో ఎలాంటి గుణాలు చూస్తానో ఆమెలోనూ అవే మంచి, గొప్ప గుణాలు ఉన్నాయి. కానీ కాంగ్రెస్ జాతకచక్రం ఆ పార్టీ నాయకత్వానికి వ్యతిరేకంగా ఉంది. సోనియాగాంధీకి మంచి నాయకత్వ లక్షణాలు ఉన్నప్పటికీ, ఈ కారణంగానే ఆమె నిలదొక్కుకోలేకపోవచ్చు. ఆమెకు ప్రాణాపాయాన్ని కూడా తోసిపుచ్చలేం. ఆమె తన భద్రతను మరింత పెంచుకోవడం అవసరం. కాంగ్రెస్ నాయకత్వం మరింత ప్రమాదంలో ఉందని స్పష్టం. కాంగ్రెస్‌కు భవిష్యత్తు లేదు. ఈ ప్రభుత్వానికి పెద్ద దెబ్బ తగలవచ్చు.

రాహుల్ గాంధీకి సంబంధించి ఆయన జాతకచక్రం నాదగ్గర లేదు. అందువల్ల నేనేమీ ఊహించి చెప్పలేను.

**-ఆనంద వల్లభ**

---

**(9వ పేజీ తరువాయి)**

''అయ్యో! అయ్యో! సస్తార్రా!సస్తార్రా! ఆగండీ! ఆగండీ'' అంటు కిష్టయ్య వాళ్ళమధ్య దూరి వాళ్ళనూ, వీళ్ళనూ నెట్టసాగాడు. నెట్టే ఊపులో అతను నీటిమీద బెండులా తేలిపోసాగాడు.

ఇంతలో...

వెనుకపాటుగా ఎవరిదో కర్ర కిష్టయ్య తలమీద బలంగా మోపబడింది. అంతే అతని తల పండిన పుచ్చకాయలా పిచ్చుకుంది. తల పగిలిన కిష్టయ్య బొక్క బోర్లా పడిపోయాడు. పగిలిన తల నీళ్ళల్లోనూ, మిగతా శరీరం నీళ్ళ బయట రేగడి బురదలోనూ పడిపోయింది.

ఎప్పుడైతే కిష్టయ్య విరుచుకుపడిపోయ్యాడో అప్పుడు జనం ఆవేశం, పొంగు మీద నీళ్ళు చిలకరించినట్టుగా, నేల రాలే ఉల్కా క్షణాలలో కళ్ళ ముందే అదృశ్యమైనట్టుగా చప్పున చల్లబడిపోయి రామాపురం రైతులంతా కొండముచ్చును చూసిన కోతుల గుంపులా చెట్టుకొకరు, పుట్టకొకరుగా పారిపోయ్యారు.

సీతంపేట వాళ్ళు నిద్రలోనుండి లేచిన వాళ్ళలా ఒక్కసారిగా ఘొల్లుమంటు కిష్టయ్యను వెల్లికిలా తిప్పారు. నిర్జీవమైన అతని పిడికిళ్ళనిండా, నోటి నిండా రేగడిమట్టి మట్టి కోసం మనిషి పడే అనంతమైన తపనకు సంకేతంగా కన్పిస్తుంది. పగిలిన అతని తలనుండి కారుతున్న రక్తం నీళ్ళల్లో కలిసి, కుమ్ములాటలో జరిగిపోయిన తూమురాళ్ళ సందుల గుండా బైటపడి, పంట కాలువల ద్వారా రెండు ఊర్ల పొలాలను తడుపుకుంటు మట్టికణాల్లో కలిసిపోయింది.

విషయం విషవాయువులా క్షణాలలో సీతంపేట చేరింది. ప్రతీకారం పాములా పడగవిప్పి బుసలుకొడుతూ ఆ ఊరి జనాన్ని రామాపురం వైపు పరుగులు తీయించింది. వాళ్ళ ఆగ్రహానికి మొట్టమొదట దగ్ధమైంది ఏ పాపం, పుణ్యం ఎరుగని ఊరి చివర గూడెం అమాయకుల ఊరి గుడిసెలు. తప్పు ఒకరిది ఫలితం ఇంకొకరికి. ఇదే నీతి తరతరాలుగా- ఆ ఊళ్ళో జరిగిన నష్టం అంచనాలకు అందనిది.

★ ★ ★

పోలీసులు కిష్టయ్య శవాన్ని పంచనామాకు తరలించారు.

రామాపురం ఊరిమీద దౌర్జన్యానికి దిగిన వాళ్ళకోసం పోలీసుల వేట మొదలవ్వటంతో సీతంపేట ఊళ్ళో కలికాని క్కూడా కనబడకుండ మొగవాళ్ళంతా మాయమైయ్యారు.

ఈ సంఘటన జరిగింది మొదలు రామాపురంలో ఆడవాళ్ళు, పిల్లలు కూడా ఏ మూలనుండి, ఏ క్షణంలో, ఏ ఉపద్రవం ముంచుకొస్తుందోనన్న భయంతో పొద్దుక్రుంగక ముందే ఇళ్ళకుచేరి తలుపులు వేసుకుంటున్నారు.

తగిన ఏర్పాట్లతో రెండు గ్రామాలవాళ్ళు ఒక్కొక్కరే పోలీసుల ముందు లొంగిపోసాగారు.

కిష్టయ్య చనిపోయిన పదకొండవ రోజు రాత్రి పెద్దచెరువు కట్టకు ఎవరో గండికొట్టారు.

కట్ట తెగిన నీరు పరవళ్ళు తొక్కుతూ పొలాలను ముంచివేస్తు ముందుకు ఉరికి, ఉరికి సీతంపేట చిన్న చెరువు పట్టాయి. ఆ చెరువు తూములు కట్టకుండా వదిలివేయటంతో నీళ్ళన్నీ బయటపడి చేలల్లో, బీళ్ళల్లో కలిసిపోయ్యాయి. ఆ విధంగా ప్రాణాలను పణంగాపెట్టి వాడుకోవాలనుకున్న నీళ్ళు ఎవరికీ కాకుండా కనుమరుగైపోయాయి. రెండు గ్రామాల మధ్య ఆరని శతృత్వానికి కారణమైనాయి.

పరిస్థితులు ఇంకా, ఇంకా విషమించడంతో రెండు గ్రామాలమధ్య పొలిమేరలో పోలీస్ పోస్టు శాశ్వతంగా ఏర్పాటైంది. అయినా ప్రతీకారం రావణకాష్టంలా తడవకో ప్రాణాన్ని, ఆస్తిని కాల్చుతునే ఉంది. రెండు గ్రామాల పొలాలు బీళ్ళుగా మారిపోయ్యాయి. బంగారం పండే నేల పగతో రక్తం పూస్తుంది.

★ ★ ★

ఆ రెండు గ్రామాల మధ్య జరిగిన విధ్వంసానికి ఇప్పుడు వయస్సు ఐదేండ్లు. ఐనా మురిక్కాలువలా పగ ప్రవహిస్తూనే ఉంది. ఆ పరిస్థితులకు భయపడి, కూలీనాలీ చేసుకొని బతికే చాలామంది గ్రామాలు వదిలి వెళ్ళిపోయారు. ఇళ్ళూ, వాకిళ్ళూ వదిలిపోలేని వాళ్ళు దుర్భర దారిద్ర్యాన్ని, కోర్టు వాయిదాలను, రాజకీయ నాయకులనూ భరిస్తూ దారుణంగా రోజులు వెళ్ళమార్చుతున్నారు.

రామాపురం బసవయ్య పెద్దకొడుకు గ్రామ కక్షలకు బలయ్యాడు. చిన్న కొడుకు వారంక్రితమే జైలుకెళ్ళాడు. బెయిలు తెచ్చుకొనే శక్తికూడా లేదు. ఇప్పుడతని భార్య మూడోనెల గర్భవతి. భర్త జైలుకెళ్ళిన పుట్టెడు దుఃఖంలోనే ఒకరోజు ఆమె అత్తతో ''అత్తమ్మా! రేపు పట్నం పొయ్యి ఆస్పత్రిలో చూయించుకుంటా. ఒకేల మొగపిల్లోడంటే తీయించుకుంటా'' అంది కుడి చేత్తో పొట్టనిమురుకుంటు, కళ్ళ వెంట ధారలుగా స్రవిస్తున్న నీటిని ఎడమ చేత్తో తుడుచుకుంటు.

''అయ్యో, ఎందుకమ్మా! రోజులెప్పుడూ ఇట్లనే ఉండవులే. అంతకూ కాదు, కూడదంటే ఈ ఊరిడిచి ఎక్కడన్న బతకబోదాం'' అంది బతకమ్మ తనూ ఏడుస్తూ కోడలితో.

''వద్దత్తా! ఉన్న నేల ఇడిచి ఎక్కడికి బోయినా బతుకు పులిస్తరాకైపోద్ది. పోని కొడుకును కన్నా, పందెం కోడిలా ఏదోఒక రోజు ఊర్ల పగలకు తెగిపోవాల్సిందే. అందుకే నే కొడుకును కన'' అంది ఓ స్థిర నిశ్చయానికొచ్చిన దానిలా ఆ ఊరి కోడలు. ''సరే, నీ ఇష్టం బిడ్డా!'' అన్నారు బసవయ్య దంపతులు కోడలితో.

★ ★ ★

సీతంపేటలో ఈడేరిన నలుగురు ఆడ పిల్లలకు తండ్రైన వీరాస్వామి మర్డర్ కేసులో జైలుకెళ్ళి ఏడాది కావస్తుంది. భార్యా పిల్లలు చేసుకుందామంటే పనిలేక, వంటి నిండా బట్ట లేక, తినడానికి తిండి లేక ఇబ్బందులు పడీ పడీ ఈమధ్యే కాస్త తేరుకున్నట్టు కన్పిస్తున్నారు.

''ఏందో! ఈమద్ద ఇది తడవ, తడవకు పట్నంబోయొస్తుంది'' అంటు ఓరోజు అప్పుడే ఆటో దిగి వస్తున్న వీరాస్వామి పెద్దకూతుర్ని చూస్తూ తన కోడలితో అంది పక్కింటి ముసలావిడ.

''ఎటో పొయ్యొస్తుంది, నీకెందుకు? ఆకలితో మాడి సావకుండ ఏదో ఒకటి చేసి కుటుంబాన్ని బతికిస్తుంది సాలదా?'' అంటు అత్తకు బదులిచ్చింది ఆ ఇంటి కోడలు.

ఏదో అర్ధమైన ముసలమ్మ కళ్ళొత్తుకుంటు ''ఎటు వంటి ఊర్లు, ఎట్లైపాయె'' అంది. ★